తాగునీటి బావిని పరిశీలించి, వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, మార్చి29 : వేసవిలో తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం ఆమె పట్టణంలోని తాగునీటి బావిని సందర్శించి, నీటి సరఫరా ప్రణాళికను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు సురక్షిత తాగునీటిని సరఫరా చేయాలన్నారు. లీకేజీలు లేకుండా అరికట్టాలని అధికారులకు సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ఎస్డీఎఫ్ నిధులను ఖర్చు చేయాలని చెప్పారు. తాగునీటి సమస్యపై ఎవరు ఫోన్ చేసినా వెంటనే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నదని తెలిపారు. వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సోమయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీడీఎస్‌యూ మండల కార్యదర్శి మహేశ్ కుమార్

టెట్ ఫీజు తగ్గించాలి

గార్ల, మార్చి 29: టెట్ ఫీజును వెంటనే తగ్గించాలని పీడీఎస్‌యూ మండల కార్యదర్శి మహేశ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో టెట్ పేపర్ – 1 ఫీజు రూ.200, పేపర్ –2కు రూ.200 మొత్తం రూ.400 ఫీజు ఉండేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా పెంచిందన్నారు. అభ్యర్థులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ తక్షణమే టెట్ ఫీజు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, సతీశ్, ప్రసాద్, సతీశ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జాతీయ మాల మహానాడు నాయకులు

రాజ్యాంగ రక్షణ యాత్రను జయప్రదం చేయాలి

నెల్లికుదురు, మార్చి 29 : జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే రాజ్యాంగ రక్షణ యాత్రను జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆయన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. యాత్రలో బహుజనులు, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అద్దంకి సైన్యం యువ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు గారె ఉపేందర్, మండల అధ్యక్షుడు బాణాల సంజీవ, నాయకులు రజిని కుమార్, యాకయ్య, రవి, వీరన్న, వరుణ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, V.D.V. RAMCHANDER RAO (Old Name), R/o. 4-1-25, Kothur Street, Hanamkonda, Hanumakonda Dist.-506001, T.S, India. have Changed My Name from V.D.V. RAMCHANDER RAO to VODAPELLY RAM CHANDER RAO (New Name), S/o. VODAPELLY SURYANARAYANA in all my Records. NTW-00

WANTED

jobs Apply Now!

★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ మెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523. NTW-321500

★BS ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీలో పనిచేయుటకు చురుకైన రిసెప్షనిస్ట్, బిజినెస్ డెవలపర్స్, అసిస్టెంట్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ (స్త్రీలు/పురుషులు) అర్జెంటుగా కావలెను. VRS వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వబడును. Cell: 7799777394 NTW-321499

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745. NTW-00

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

LEASE/ RENT

★HNK, ఆదాలత్ నుండి K.L.N రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్ (S.V.కాలనీ) రోడ్ నెం.5, 4 అంతస్థుల భవనం, ప్రతి ఫ్లోర్ 1650 Sft కిరాయి / లీజ్ కి ఇవ్వబడును. (New బిల్డింగ్) సంప్ర॥ సెల్ : 9502879612 KMM-11619

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

మండుటెండలో నెత్తిన రుమాలు కట్టుకుని బైక్‌పై వెళ్తున్న ప్రజలు

బైక్‌పై వెళ్తున్న యువకుడు

ఆటో కూల్‌గా ఉండేందుకు పరదా, చెట్టుకొమ్మలు ఏర్పాటు చేసిన డ్రైవర్

- జిల్లాలో 41 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

మండుతున్న ఎండలు..

మహబూబాబాద్, మార్చి 29 (నమస్తే తెలంగాణ) : ఏప్రిల్, మే నెలలు రాక ముందే ఎండలు దంచికొడుతున్నాయి. భానుడు భగభగ మండుతున్నాడు. ఉదయం ఎనిమిది దాటక ముందే సూర్యుడు నిప్పులు కురిపిస్తుండడంతో జనం బయటికి రావడానికి జంకుతున్నారు. వారం రోజుల క్రితం వరకు మామూలుగానే ఉన్న ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరగడంతో జనం తట్టుకోలేకపోతున్నారు. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నాలుగు రోజుల క్రితం వరకు 36 నుంచి 37 డిగ్రీలున్న ఉష్ణోగ్రత 41 డిగ్రీలకు చేరడంతో మధ్యాహ్నం పూట రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండ తీవ్రతకు జనం బయటికి వెళ్లడం లేదు. ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉండడంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్, ఇందిరాగాంధీ సెంటర్, ముత్యాలమ్మ గుడి సెంటర్, మార్కెట్ రోడ్, మదర్ థెరిసా సెంటర్, వైఎస్సార్ సెంటర్ తదితర ప్రాంతాల్లో ప్రధాన రహదారులన్నీ మధ్యాహ్నం బోసిపోయి కనిపిస్తున్నాయి. ప్రస్తుతం కనిష్ఠ ఉష్ణోగ్రత 23 డిగ్రీలు కాగా, గరిష్ఠ ఉష్ణోగ్రత 41డిగ్రీలకు చేరింది. ఎండలో బయటకు వచ్చే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఏప్రిల్, మే రెండు నెలలు ఎండలతో పాటు వడగాలులు వీచే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎండలో బయటికి వచ్చేవారు తగు జాగ్రత్తలు పాటించాలి. వడదెబ్బకు గురైన వ్యక్తికి వెంటనే చల్లటి నీటితో ఒళ్లంతా తుడిచి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి. పిల్లలు, వృద్ధులు ఎండలో బయటకు వెళ్లొద్దు. రైతులు, కూలీలు పని చేసే చోట కనీస జాగ్రత్తలు తీసుకోవాలి.

- డాక్టర్ బానోత్ నెహ్రూ, ఎండీ మహబూబాబాద్

నెత్తిన రుమాలు వేసుకొని వెళ్తున్న యువకుడు

తోపులాటలో ఒకరు మృతి

నలుగురిపై కేసు నమోదు

గూడూరు, మార్చి 29 : ఇరువర్గాల మధ్య జరిగిన తోపులాటలో ఒకరు మృతిచెందిన ఘటన గూడూరు మండలం గుండెంగ గ్రామ పరిధి తేజావత్ ధంజ్యాతండాలో శుక్రవారం జరిగింది. ఎస్సై నగేశ్ కథనం ప్రకారం.. ధంజ్యాతండాకు చెందిన తేజావత్ భద్రు(45) కుమారుడు లక్ష్మణ్ హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఈ నెల 3న అతడు హైదరాబాద్‌లో మృతిచెందాడు. ఇదే తండాకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన నవీన్, అమ్మి, రేణుక, సునీత కూడా హైదరాబాద్‌లో జీవిస్తున్నారు. వీరు ఇటీవల తండాకు వచ్చారు. కాగా, లక్ష్మణ్ మృతికి నవీన్ కుటుంబ సభ్యులే కారణమని భద్రు, నవీన్ కుటుంబ సభ్యులకు తండాలో శుక్రవారం గొడవ జరిగింది. ఈ గొడవలో ఒకరినొకరు తోసుకోగా, టీ భద్రు కిందపడిపోయి స్పృహ కోల్పోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు నర్సంపేటకు తరలిస్తుండగా మృతి చెందాడు. భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుంతలను పూడ్చివేయిస్తున్న ఎస్సై సతీశ్

రోడ్డుపై గుంతలను పూడ్చిన ఎస్సై

నర్సింహులపేట, మార్చి 29 : మండలంలోని గోపతండా సమీపంలో వరంగల్ – ఖమ్మం ప్రధాన రహదారిపై గుంతలను శుక్రవారం ఎస్సై గండ్రాతి సతీశ్ పూడ్చి వేయించారు. రహదారిపై ఏర్పడిన గుంతలతో ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బియ్యం, సాయం అందజేస్తున్న ముస్లింలు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కేసముద్రం, మార్చి 29 : మండలంలోని బ్రహ్మంగారి తండాకు చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ ఆజంఖాన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం ముస్లిం మతపెద్దలు, సంఘం నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.7500 నగదు, 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్, మహ్మద్ హఫీజ్, షేక్ నయీం, షేక్ అక్బర్, షేక్ మైబు, సుభాని, భాషామియా, యాకూబ్, సర్వర్, సలీం, గఫార్, జావిద్, రఫీ, అషీద్ పాల్గొన్నారు.

పలువురిపై గృహహింస కేసు

చెన్నారావుపేట, మార్చి 29 : పలువురిపై పోలీసులు శుక్రవారం గృహ హింస కేసు నమోదు చేశారు. ఎస్సై గూడ అరుణ్ కథనం ప్రకారం.. మండలంలోని గొల్లభామతండా పంచాయతీ పరిధిలోని అడ్డబాట తండాకు చెందిన భూక్యా రాజేందర్‌కు సునీతకు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సునీతను భర్త రాజేందర్, అతడి తల్లి, అక్క, తమ్ముడు పలు కారణాలతో రోజూ హింసిస్తున్నట్లు తెలిపారు. సునీత ఫిర్యాదు మేరకు భర్త రాజేందర్, అత్త వీరమ్మ, మరిది నవీన్, ఆడబిడ్డతోపాటు మరో ఇద్దరిపై గృహహింస కేసు నమోదు చేసినట్లు వివరించారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు : ఎమ్మెల్యే

మరిపెడ, మార్చి 29 : డోర్నకల్ నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి నివారణకు రూ.కోటి నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మరో కోటి నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. మారుమూల ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, ఐనమల్లు, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న బీజేపీ

మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య

మహబూబాబాద్ రూరల్, మార్చి 29 : దేశంలో కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న బీజేపీని ఓడించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జీ నాగయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అవినీతిని వెలికితీస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ దానిని చట్టబద్ధం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సాదుల శ్రీనివాస్, ఆకుల రాజు, వీరయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే

- ఫాతిమా చర్చి నుంచి శనిగపురం వరకు భారీ ర్యాలీ
- ప్రాణ త్యాగం చేసిన గొప్ప వాడు ఏసుక్రీస్తు
- వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల

మహబూబాబాద్ రూరల్, మార్చి 29 : మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా గుడ్ ఫ్రైడేను శుక్రవారం క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని ఫాతిమా చర్చి నుంచి క్రీస్తు వేషధారణలో సిలువతో శనిగపురం చర్చి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. శనిగపురం ఏసుగుట్ట వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గంలో నడవాలన్నారు. సత్యాన్ని నమ్మిన వారికి ఎప్పుడూ కీడు జరగదన్నారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా దేవాలయ విచారణ గురువు ఫాదర్ సైమన్, శనిగపురం ఏసుగుట్ట గురువులు ఫాదర్ పాల్‌రాజ్, ఫాదర్ పీటర్, జోసెప్, కేసముద్రం, నెల్లికుదురు, బలపాల గురువులు ఫాదర్ కిరణ్, కిశోర్, ఈదులపూసపల్లి, శనిగపురం క్రైస్తవులు పాల్గొన్నారు.

క్రీస్తు వేషధారణలో సిలువతో ర్యాలీగా వెళ్తున్న క్రైస్తవులు

ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల వసూల్

ఐదుగురిని విచారిస్తున్న పోలీసులు

మహబూబాబాద్ రూరల్, మార్చి 29 : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నియమించిన ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు వసూళ్లకు పాల్పడిన ఘటన శుక్రవారం జిల్లాలో జరిగింది. స్థానికుల సమాచారం మేరకు.. ఎన్నికల విధుల కోసం నియమించిన ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి, ఓ హెడ్ కానిస్టేబుల్, ఫొటో కెమెరామెన్, ఓ అసిస్టెంట్ అధికారి, కారు డ్రైవర్ కలిసి శుక్రవారం మండలంలోని రెడ్యాల గ్రామ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. ఓ బెల్ట్ షాప్ వద్దకు వెళ్లి యజమానిని బెదిరించినట్లు సమాచారం. అతడి ఫోన్ ద్వారా అసిస్టెంట్ అధికారి ఫోన్ పేకు రూ.5వేలు పంపించుకున్నాడని స్థానికులు పేర్కొన్నారు. డోర్నకల్ పరిధిలోని ఓ గ్రామంలో కిరాణా షాపు వ్యక్తి నుంచి రూ.10 వేలు వసూలు చేసినట్లు సమాచారం. వీరు ఇరువురు ఎన్నికల యాప్ ద్వారా ఫిర్యాదు చేయడంతోపాటు కలెక్టర్, ఎస్పీకి సైతం ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఏసీపీ తిరుపతి

సంగెం, మార్చి 29 : శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని మామునూరు ఏసీపీ తిరుపతి హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన రౌడీషీటర్లకు శుక్రవారం పోలీసుస్టేషన్‌లో కౌన్సెలింగ్ చేశారు. ఎలాంటి గొడవలకు వెళ్లకుండా పనులు చేసుకుని కుటుంబాలను పోషించుకోవాలన్నారు. సత్ప్రవర్తన కలిగిన వారి రౌడీషీట్ తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో సీఐ ఇస్లావత్ శ్రీనివాస్, ఎస్సై లావుడ్యా నరేశ్ పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో మెలగాలి

ఆత్మకూరు : రౌడీషీటర్లకు సీఐ క్రాంతికుమార్ కౌన్సెలింగ్ చేశారు. ఎలాంటి నేరాలకు పాల్పడొద్దని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉంది

వరంగల్, మార్చి 29 : ఇతర దేశాల కంటే భారతదేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని సీఏ తోటపల్లి విజయ్ అన్నారు. శుక్రవారం హంటర్ రోడ్డులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ అఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ ధ్వర్యంలో సీఏ భగవాన్‌దాస్ ముందాడ అధ్యక్షతన అడిట్‌పై జరిగిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థ దృఢంగా ఉండడం వల్లే బ్యాంకింగ్ రంగం ఒడిదుడుకులు లేకుండా సాగుతున్నదన్నారు. వరంగల్ ఐసీఏఐ చైర్మన్ భగవాన్‌దాస్ మాట్లాడుతూ.. సీఏలు ఆడిటింగ్‌ను బాధ్యతగా నిర్వహిస్తున్నారన్నారు. సదస్సులో చార్టర్డ్ అకౌంటెంట్స్ మాదారపు సుజిత్, రాయబారపు హరికృష్ణ, తోట కరుణాకర్, చంచల్ అగర్వాల్, బిందు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న విజయ్

డీజే బాక్స్ పడి బాలుడి మృతి

కురవి(సీరోలు), మార్చి 29 : సీరోలు మండలం బూర్గుచెట్టుతండా జీపీ పరిధిలోని పీక్లా తండాలో శుక్రవారం పెళ్లి వేడుకలో విషాదం జరిగింది. డీజే బాక్సులు పడి బానోత్ మనోజ్(14) మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. బానోత్ శ్రీను చిన్నకుమారుడు మనోజ్ (14) తండాలో జరుగుతున్న పెళ్లికి వెళ్తున్నాడు. అదే సమయంలో ఎం సాయి డీజే బాక్సులు తీసుకొని వెళ్తుండగా ప్రమాదవశాత్తు బాక్సులు మీద పడి బాలుడు మృతి చెందాడు. తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీరోలు ఎస్సై విజయ రామ్‌కుమార్ తెలిపారు.

సుభాశ్ స్ట్రీట్‌లో చోరీ

డోర్నకల్, మార్చి 29 : డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని సుభాశ్ స్ట్రీట్‌లో గురువారం రాత్రి చోరీ జరిగింది. వివరాల్లోకి వెళితే.. మున్సిపాలిటీ పరిధిలోని సుభాశ్ స్ట్రీట్‌కు చెందిన పెండ్యాల రాకేశ్ కుటుంబ సభ్యులతో కలిసి మూడు రోజుల క్రితం హైదరాబాద్‌కు వెళ్లాడు. గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి, బీరువా పగులగొట్టి నగదును అపహరించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

మాట్లాడుతున్న మాజీ రాజ్యసభ సభ్యుడు రామ్మోహన్ రావు

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా హుస్సేన్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, మార్చి 29 : గూడూరు మండల మచ్చర్ల గ్రామానికి చెందిన జాటోత్ హుస్సేన్‌నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని నందనా గార్డెన్‌లో వివేకానంద విద్యాసంస్థల అధినేత ఎడ్ల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పౌర సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి రామ్మోహన్‌రావు ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడుతూ.. మారుమూల తండాలో పుట్టిన హుస్సేన్‌నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్‌లో సభ్యుడిగా ఎన్నికవడం గొప్ప విషయమన్నారు. అనంతరం హుస్సేన్‌నాయక్‌ను ఘనంగా సన్మానించారు.

మాధవాపురం గ్రామంలో రూట్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

మాధవాపురంలో రూట్‌మార్చ్

కురవి, మార్చి 29 : ఎస్సీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణలో శుక్రవారం కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాధవాపురంలో కురవి ఎస్సై గోపి కేంద్ర బలగాలతో రూట్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు సహకరించాలన్నారు.

జోరుగా ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌లు

కమలాపూర్, మార్చి 29 : మండలంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)క్రికెట్ బెట్టింగ్‌లు జోరుగా కొనసాగుతున్నాయి. ఆయా జట్ల గెలుపు, ఓటములపై యువకులు రూ.లక్షల్లో బెట్టింగ్ పెడుతున్నారు. కమలాపూర్, ఉప్పల్, భీంపల్లి, శనిగరం, మర్రిపల్లిగూడెం, గూడూరు, అంబాల తదితర గ్రామాల్లోని యువకులు రాత్రి 12గంటల వరకు సెల్‌ఫోన్‌లోనే బెట్టింగ్‌లు చేస్తున్నారు. కొందరు యువకులు బ్రోకర్లుగా మారి క్రికెట్ బెట్టింగ్‌లను నిర్వహిస్తున్నారు. ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా నగదు చెల్లింపులు చేస్తున్నారు. ఇలా రోజూ లక్షల రూపాయల బెట్టింగ్ చేస్తూ కొందరు యువకులు డబ్బులు పొగొట్టుకుంటున్నట్లు తెలిసింది. క్రికెట్ బెట్టింగ్‌లపై పోలీసులు దృష్టిసారించి, బ్రోకర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

వర్ధన్నపేట, మార్చి 29: ఆకేరువాగు బ్రిడ్జిపై బైక్ అదుపుతప్పి పడిపోవడంతో ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన శుక్రవారం జరిగింది. ఇల్లంద గ్రామానికి చెందిన వెంకటస్వామి వర్ధన్నపేటలో వ్యక్తిగత పని కోసం వెళ్లి తిరిగి స్వగ్రామానికి బయల్దేరాడు. ఈ క్రమంలో తన బైక్ అదుపుతప్పి ఆకేరువాగు బ్రిడ్జిపై పడిపోయాడు. దీంతో తీవ్రగాయాలు కాగా అపస్మారక స్థితికి చేరాడు. వెంటనే ఇతర వాహనదారులు 108, పోలీసులకు సమాచారం ఇచ్చి దవాఖానకు తరలించారు.